



# నచ్చిన కథలు













< $1 Series
Rent / Print

## ఎమ్బీయస్ ప్రసాద్





# నచ్చిన కథలు

< $1 Series
Rent / Print

ఎమ్బీయస్
ప్రసాద్

# నచ్చిన కథలు

## 1

## ఎమ్బీయస్ ప్రసాద్

ఎమ్బీయస్ ప్రచురణలు
హైదరాబాద్

నెల అద్దెకు - రూ॥ 20 లు॥
ప్రింట్‌ఔట్ తీసుకోవడానికి రూ॥ 40 లు॥

# మనవి

గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్‌లో నేను "ఎమ్బీయస్ కబుర్లు" అనే శీర్షిక నిర్వహిస్తూ వుంటాను. నా ఆర్టికల్స్ తాలూకు ఆర్కయివ్స్ సరిగ్గా వుండటం లేదని పాఠకులు తరచుగా ఫిర్యాదు చేస్తూ వుంటారు. ఒకటి వుంటే మరొకటి వుండదని ఈమెయిల్స్ రాస్తూ వుంటారు.

వెబ్‌సైట్ నిర్వాహకులకు వాళ్లకుండే సాంకేతిక పరమైన యిబ్బందులు వాళ్లకుంటున్నాయి. ఉన్న ఆర్టికల్స్ పెట్టడానికే వాళ్లకు సమయం చాలనప్పుడు లింకులు తెగిపోయిన పాతవి వెతికి మళ్లీ పెట్టమంటే వాళ్లకు కుదరటం లేదు. ఇటీవలే నా కబుర్లు చదవడం మొదలుపెట్టినవాళ్లు గతంలో రాసినవాటి వివరాలు అడుగుతూంటారు.

అందువలన నేను వాటిని గ్రేట్ ఆంధ్రా డాట్‌కామ్ సౌజన్యంతో ఈ-బుక్స్‌గా అందించబోతున్నాను. ఇవి పిడియఫ్ ఫార్మాట్‌లో ఈ బుక్స్‌లో లభిస్తాయి. పిడిఎఫ్ కాబట్టి ప్రింటవుట్ తీసుకోవడం కూడా సులభం.

ఈ పుస్తకంలో నాకు నచ్చిన కథలు కొన్నిటిని ప్రస్తావించాను. రచయిత వారీగా, ఒక్కో రచయితకు ఒక్కో కథ చొప్పున పరిచయం చేశాను. ఈ కథే ఆ రచయిత బెస్ట్ అని చెప్పను. ఒక రచయితకు ఒకటే బెస్ట్ వుండదు. చాలా వుంటాయి. సంకలనకర్త తనకు నచ్చిన కథను సంకలనంలో చేరుస్తూ వుంటాడు.

ఇప్పటికే అనేక సంకలనాలు వచ్చాయి. వాటిల్లో చాలా కథలు రిపీట్ అవుతూ వుంటాయి. అవి కాకుండా వేరేవి చెప్పాలని ప్రయత్నం. ఎంతవరకు మీకు నచ్చిందో తెలియబరచండి. తక్కినవి కూడా అందుబాటులోకి తెస్తాను.

భవదీయుడు

**ఎమ్బీయస్ ప్రసాద్**

*జనవరి 01, 2012*

mbsprasad@gmail.com

## విషయసూచిక


01 తనదాకా వచ్చింది - శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 05

02 శిక్షావల్లి - మల్లాది రామకృష్ణశాస్త్రి 09

03 చెడిపోయిన మనిషి - కొడవటిగంటి కుటుంబరావు 13

04 దోషగుణం - చలం 17

05 పడవ ప్రయాణం - పాలగుమ్మి పద్మరాజు 20

06 విడిచేసిన అసలు విషయం - బుచ్చిబాబు 24

07 సంపెంగపూవు 26

08 దేవుణ్ణి చూసినవాడు 30

09 గ్యారా కద్దూ బారా కోత్వాల్ 34

10 జంక్షన్‌లో బడ్డీ 38

11 జాతక కథ 42

12 జీవధార 46

13 కృతజ్ఞత 49

14 విలువలు 53

15 టెన్నిస్ టూర్నమెంట్ 57

16 లండన్ హాలీడే 61

17 చావులకొండ 66

18 శాంసన్ డిలైలా 69

19 చేదుకూడా ఒక రుచే 73

20 అరుదైన ఆత్మహత్య 77

# తనదాకా వచ్చింది

మొదటిగా ముచ్చటించుకునే కథకుడు శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి. వ్యావహారిక భాషనే వాడడం, చమత్కార సంభాషణలతోనే కథ నడపడం, వాస్తవికంగా రాయడం ఆయనతోనే ప్రారంభమైంది. గోదావరిజిల్లాల యాసలోనే రాసిన ఆయన కథల్లో తెలుగుదనం జాలువారుతూ వుంటుంది. ఆయన కథల్లో ఆయనకు బాగా పరిచితమైన వాతావరణాన్నే చూపించారు. అగ్రహారికుల్లో వుండే అవలక్షణాలను ఎత్తి చూపారు. ఈయన రాసిన "ఇలాటి తవ్వాయి వస్తే..?" నా దృష్టిలో అత్యుత్తమ దళిత కథ. "మాదిగ పల్లె" కూడా మంచి కథే. సంఘసంస్కరణ చేస్తున్నాను కాసుకోండి అని చెప్పకుండా సమాజంలో లోపాలను మన దృష్టికి తెచ్చారు.

నేను యిప్పుడు చెప్పబోయే కథ పేరు "తనదాకా వచ్చింది" అనే 1927 నాటి కథ. విశాలాంధ్రవారు ప్రచురించిన "పుల్లంపేట జరీచీర" కథాసంకలనంలో వుంది. దాని ముందు మాట చదివితే శ్రీపాద వారి కథల గురించి పి.రాజేశ్వరరావుగారు (విశాలాంధ్రకు మేనేజర్‌గా పనిచేశారు) ఎన్ని శ్రమదమాదులకు ఓర్చారో తెలుస్తుంది.

కథాకాలం వీరేశలింగం గారి విధవా వివాహాలకు సంబంధించినది. అప్పట్లో వీరేశలింగంగారు స్త్రీ పునర్వివాహం గురించి ఛాందసులతో యుద్ధాలు చేస్తున్నారు. కొంతమంది యువకులు వీరేశలింగం గారిని అనుసరిస్తున్నారు. అలా అనుసరించిన ఓ యువకుడి భార్య గురించిన కథ యిది. దీనిలో నాకు నచ్చినదేమిటంటే అటువంటి సంధియుగంలో స్త్రీలు ఎలా ప్రవర్తించారు అన్నది ప్రదర్శించారు కథకుడు. ఎందుకంటే ఏ చదువైనా, సంస్కారమైనా, సంస్కరణ ఐనా స్త్రీల వరకు చొచ్చుకుపోయినప్పుడే అవి నిలుస్తాయి. మగవాడిది రచ్చబండలో వాదనకే పరిమితం. అమలు చేయవలసినది స్త్రీయే. ఒక మహిళలో మార్పు వచ్చిందంటే తన సంతానం ఆలోచనాధోరణిలో మార్పు తేగలదు.

తద్వారా సమాజాన్నే మార్చగలదు. వితంతువివాహాల గురించి సమాజంలో యింతటి మార్పు వచ్చిందంటే దానికి కారణం ఆనాటి వనితలలో వచ్చిన మానసికపరివర్తనం. దాని బీజాలు యీ కథలో నాకు కనబడ్డాయి.

కథ చిన్నదే. యాజులనే ఛాందస పురోహితుడు మహేంద్రవాడ అనే పల్లెటూళ్లో వున్నాడు. ఆయనకు నలుగురు కొడుకులు. పెద్దకొడుకు వేరుగా వుంటున్నాడు. రెండోవాడు యిల్లరికం వెళ్లాడు. మూడోవాడు తండ్రి వెంటే తిరుగుతూ ఆయన మాట వేదవాక్కుగా పాటిస్తున్నాడు. నాలుగో కొడుకు రామచంద్రం కాస్త కొత్తరకంగా ఆలోచించడం యీ మధ్యే మొదలుపెట్టాడు. పెద్దకూతురు చంద్రమ్మను మద్రాసులో ప్లీడరుగా పనిచేస్తున్న వేంకటరావుకి యిచ్చి పెళ్లి చేశాడు. వాళ్లిద్దరూ అన్యోన్యంగా వున్నారు.

రెండో కూతురు సోమమ్మకు ఎనిమిదోయేట పెళ్లిచేశారు. ఆమె భర్త బెంగాలు నాగపూరు రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడు. యాజులు కాశీకి వెళుతూండగా రెండో అల్లుడు ఒక యురేషియను(ఆంగ్లో-యిండియన్)తో చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతూ వుండగా చూశాడు. దాంతో అతను తన యింటికి వచ్చినపుడు తన బంతికి (కలిసి భోజనం చేయడం) రానిచ్చాడు కాదు. అది మొదలు ద్వేషాలు ముదిరాయి. ఎవరూ తగ్గలేదు. ఈయన కాపురానికి పంపలేదు. ఇపుడు వయసు పధ్నాలుగేళ్లు.

చంద్రమ్మకు పాతికేళ్లు. పిల్లలు లేరు. నెల్లాళ్లక్రితం సంక్రాంతికి పుట్టింటికి భర్తతో వచ్చింది. అతను వెళ్లిపోయినా కొన్నాళ్లు వుండి వెళదామని వుండిపోయింది. మద్రాసులో వీరేశలింగం పంతులుగారు ఒక పెద్దప్లీడరు చిన్నకూతురికి పునర్వివాహం జరిపిస్తే వెంకటరావు ఆ పెళ్లికి వెళ్లి తాంబూలం పుచ్చుకుని వచ్చాడు. ఆ వార్త పత్రికలలో వచ్చింది. అది యాజులు వూళ్లోవాళ్లు చదివి అతనికి చెప్పారు. దాంతో యాజులుకు ఒళ్లుమండిపోయి, చంద్రమ్మతో "నీ మొగుడు కులభ్రష్టుడయ్యాడు కాబట్టి కాపురానికి వెళ్లవద్దు. మనోవృత్తికి దావా వేస్తాను" అన్నాడు.

ఈయన ఆ పెళ్లికి ఎందుకు వెళ్లాలి, యీ తంటా ఎందుకు తేవాలి? అనిపించింది చంద్రమ్మకి. ఒకవేళ అక్కడ వుంటే నేను కూడా వెళ్లి వుందునేమో అని కూడా అనుకుంది. మద్రాసు వెళతానంటే తండ్రి పంపనంటున్నాడు. మొగుడి ప్రేమ, తలిదండ్రుల వాత్సల్యం రెండూ కావాలంటే దక్కేట్టు లేవు. మొగుడు ఉత్తరం రాసినా జవాబివ్వలేదు. చంద్రమ్మ తల్లికి బెంగపట్టుకుంది. "తన యింట్లో వితంతువులు లేరు. ఆ పిల్ల మన చుట్టంకాదు, అల్లుడు ఎందుకు వెళ్లాలి ఆ పెళ్లికి? వెడితే ఏం వొరిగింది?" అనుకుంది. కోడళ్లు

దెప్పిపొడుస్తారన్న భయమూ వుంది.

వేంకటరావు చూసి చూసి తమతో బాటు వుండే కజిన్ సుందరంను అత్తారింటికి పంపాడు. అతన్ని యాజులు తృణీకరించాడు. విధవావివాహం మరీ అంత చెడ్డది కాదేమోననుకునే రామచంద్రం అతన్ని తీసుకెళ్లి రహస్యంగా చెల్లితో మాట్లాడించాడు. చంద్రమ్మ మరిదికి చెప్పింది "సాధ్యమైనంత మట్టుకు రాజీ జరిగేలాగ చూస్తాను. వీలులేదని తోచిందంటే వెంటనే వచ్చేస్తాను. సంవత్సరాది దాకా నాకు గడువివ్వమని మీ అన్నగారికి చెప్పు" అంది.

సంగతంతా విని వెంకటరావు మామగారిమీద కోపంతో మరో విధవావివాహానికి పౌరోహిత్యం తప్ప తక్కిన కార్యక్రమం అంతా దగ్గరుండి జరిపించాడు. ఆంధ్రపత్రిక యీ వైనం అంతా రాసి వీరేశలింగంగారి తర్వాత వెంకటరావే వారసుడని రాసింది. యాజులుకి శివాలెత్తిపోయాడు. వాణ్ని మర్చిపో అని కూతురుకి చెప్పాడు.

ఇలావుండగా సోమమ్మ భర్త మెయిలు యింజను కింద పడి చచ్చిపోయాడు. ఆమె అత్తారు కబురెట్టారు – పదోనాటికైనా మీ అమ్మాయిని తీసుకుని వస్తే వితంతువు చేసి పంపిస్తామని. పధ్నాలుగేళ్ల పిల్లకి జుట్టు తీయించడమంటే తల్లికి కూడా వోఘాయిత్యంగా తోచింది. మొగుడు ఎంత చెప్పినా వినలేదు. "ముందు నా పీక పిసికేసి తరవాత మీ యిష్టం వచ్చినచోటికి తీసుకెళ్లండి" అంది. దాంతో యాజులు తారస్థాయిలో తిట్టబోతే రామచంద్రం అడ్డు వచ్చాడు. తండ్రి తిట్టిపోశాడు – 'ఆడపీనుగులికీ దుర్బుద్ధి పుట్టిస్తున్నావని' రామచంద్రం భార్య మరదలిని తన గదిలోకి తీసుకెళ్లి దాచేసింది. చివరకి ఆ ప్రయాణం ఆగిపోయింది.

తన చెల్లెలికి వైధవ్యం వచ్చేసరికి చంద్రమ్మకి జ్ఞానోదయం అయింది. "వారు చేసిన పని తప్పనుకున్నాను. ఇలాంటి నేనెరుగని పిల్ల లెందరిలా అయిపోయారో వాళ్ల గతి ఏమిటి?" అన్న ఆలోచనలో పడింది. వెంటనే యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. చెల్లెల్ని తన యింట్లో వున్న మరిది సుందరానికి యిచ్చి పెళ్లి చేయాలనుకుంది. రామచంద్రం భార్య కూడా ఆమెకు వత్తాసు పలికింది. సోమమ్మను ఒప్పించారు. తండ్రి, అతనికి మద్దతు పలికే అన్నగారూ ఊరెళ్లగా చూసి తల్లి దగ్గరకి వెళ్లి చంద్రమ్మ విషయమంతా చెప్పింది.

తల్లి మొదట్లో భయపడింది. చివరికి వెంటనే పెళ్లి చేస్తే ఏడాదైనా పాతబడనివ్వరాదూ? అంది. రామచంద్రం బావగారికి టెలిగ్రాం యిచ్చి వీళ్లందరినీ తీసుకుని బయలుదేరాడు. మద్రాసులో చంద్రమ్మ, వెంకటరావుల అన్యోన్యం చూసి రామచంద్రం భార్య తనకూ అనువంటి

అనుభవం కలుగుతుందా? అని గుటకలు వేసింది. వెంకటరావు బావమరిదికి మద్రాసు ఆసరా చూపిస్తానన్నాడు. సుందరం, సోమమ్మ దండలు మార్చుకుని పెళ్లి చేసుకున్నారు.

పౌరోహిత్యం బేరాలు ఒకదానిమీద ఒకటి తగలగా యాజులు, మూడో కొడుకూ పదిహేను రోజుల తర్వాత యింటికి చేరారు. భార్య వణుకుతూ కూతురు రాసిపెట్టి పోయిన ఉత్తరం చేతికిచ్చింది. యాజులు ఎగిరిపడుతూ "ఆ వెంకటరావు, సోమమ్మక్కూడా వెధవపెళ్లి తగలేశాడు. ఇదంతా నువ్వే చేశావ్" అన్నాడు. 'ఈ వార్త వినడం కోసమే యెదురుచూస్తూ వున్న ముసలావిడ "ఇంకా గింజుకోండి" అంటూ మెల్లిగా యింటోకి వెళ్లిపోయింది' అన్న వాక్యంతో కథ ముగుస్తుంది.

ఈ కథను నలుగురు స్త్రీల పరంగా ఆలోచించి చూడండి. కథలో సొగసు మీకే తడుతుంది.

●

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=530**